డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ కమాండెంట్‌గా సీపీ కల్మేశ్వర్ సతీమణి రోహిణి ప్రియదర్శిని

డిచ్‌పల్లి, జూన్17: రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని డిచ్‌పల్లిలోగల ఏడో బెటాలియన్ కమాండెంట్‌గా ఐపీఎస్ అధికారిణి రోహిణి ప్రియదర్శినిని నియమించింది. రోహిణి ప్రియదర్శిని నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్ సతీమణి. ఇక్కడ పనిచేసిన బి. రాంప్రకాశ్‌ను ప్రభుత్వం బదిలీచేసింది. 11నెలల వ్యవధిలోనే ఆయన ట్రాన్స్‌ఫర్ అయ్యారు. రెండు రోజుల్లో రోహిణిప్రియదర్శిని కమాండెంట్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

సొసైటీ నిధులు పక్కదారి!





- జిల్లాలోని 23 సొసైటీల్లో నిధుల మళ్లింపు
- ఆడిట్‌తో వెలుగులోకి..
- నిధుల రికవరీపై దృష్టిపెట్టిన సహకార శాఖ అధికారులు
- ఇప్పటికే సొసైటీలకు నోటీసుల జారీ
- సహకార చట్టం ప్రకారం చర్యలకు సిద్ధమవుతున్న యంత్రాంగం
- సొసైటీలకు వస్తున్న కమీషన్, ఇతర నిధులపై అధికారుల ఆరా

నిజామాబాద్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో కొన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో నిధులు పక్కదారి పట్టాయి. ఈ తంతాంగంపై జిల్లా సహకార యంత్రాంగం దృష్టిపెట్టింది. జిల్లాలోని 23 సంఘాల పరిధిలో ఈ అవకతవకలు జరిగినట్లు ఆడిటింగ్ ద్వారా వెలుగులోకి వచ్చాయి. అవకతవకలు జరిగినట్లు గుర్తించిన కొన్ని సంఘాలకు ఇప్పటికే నోటీసులు జారీచేశారు. సర్‌చార్జీలను వసూలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మిగతా సంఘాల్లో కూడా ఆడిటింగ్‌ను కొనసాగిస్తున్నారు. ధాన్యంకొనుగోళ్లు, రుణాల పంపిణీ అంశాలను పరిగణలోకి తీసుకొని ఏ సొసైటీ పరిధిలో ఎంత గోల్‌మాల్ జరిగింది.. రికవరీ అనే అంశాలపై అధికారులు దృష్టిపెట్టారు. సహకారశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రికవరీ చేసేందుకు ఈ నోటీసులను జారీచేశారు. కొన్ని సొసైటీల్లో చర్యలు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిళ్లు రావడంతో అధికారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సహకార చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.

జిల్లాలో 89 సహకార సంఘాలు

జిల్లాలో 89 వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు సరఫరా చేయడంతోపాటు ఈ సంఘాల ద్వారా రుణాలను కూడా అందిస్తున్నారు. స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడంతో పాటు వసూళ్లను చేపడుతున్నారు. ఇవేకాకుండా ధాన్యం కొనుగోళ్లను చేపట్టడం వల్ల ప్రతీ సహకార సంఘానికి సాలీన కమీషన్ వస్తోంది. రెండు సీజన్లలో కొనుగోలు చేయడంతో లక్షల నుంచి కొన్ని సంఘాలకు రూ.కోటి వరకు ఆదాయం వస్తోంది. ఈ సంఘాల్లో జరిగే కార్యకలాపాలను ప్రతీ ఏడాది సహకార శాఖ ద్వారా ఆడిటింగ్ చేస్తారు. ఏ సొసైటీ పరిధిలోనైనా ఎక్కువగా అవకతవకలు ఉంటే ఆ పాలకవర్గం చైర్మన్, అధికారుల ద్వారా రికవరీ చేస్తారు.

మార్క్‌ఫెడ్‌కు జమ చేయని వైనం

జిల్లాలో గత కొన్నేళ్లుగా ధాన్యం కొనుగోలు చేపట్టడంతో కొన్నిసొసైటీలకు కమీషన్ వస్తోంది. ఎరువులను అమ్మకాలు చేయడంతో డబ్బులు వస్తున్నాయి. మార్క్‌ఫెడ్ ద్వారా సహకార సంఘాలకు ఎరువులను అందిస్తున్నారు. ముందుగా డీడీలను అందించిన సొసైటీలకు ఎరువులను సరఫరా చేయగా అత్యవసర సమయంలో కొన్ని సొసైటీలకు మొదట డబ్బులు చెల్లించకున్నా ఎరువులను సరఫరాచేశారు. ఎరువులు అమ్మిన తర్వాత డబ్బులను మార్క్‌ఫెడ్‌కు జమచేయాల్సి ఉన్నా కొన్ని సొసైటీల పరిధిలో అది జరగలేదు. కొన్ని సొసైటీల్లో ఎక్కువ మొత్తంలో కమీషన్ వచ్చిన ఆ డబ్బులను ఇతర పనులకు మళ్లించారు. కొన్ని సొసైటీల పరిధిలో గోదాంలు, ఇతర భవన నిర్మాణాలను చేపట్టారు. వీటిలో కొన్ని అనుమతులు ఉండగా, మరికొన్ని అనుమతులు లేకుండానే పనులు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రజాప్రతినిధుల అండదండలతో కొన్నిసొసైటీల చైర్మన్లు ఇష్టారీతిలో డబ్బులను ఖర్చుచేశారు. గత ఏడాది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యకలాపాలపై నిర్వహించిన ఆడిట్‌లో కీలకమైన విషయాలు బయటపడ్డాయి. కొన్ని సొసైటీల్లో చైర్మన్‌లు ఎలాంటి అనుమతులు లేకుండానే డబ్బులను ఖర్చుచేశారు. గోదాంలతోపాటు ఇతర నిర్మాణాలను చేశారు. కొన్నిసొసైటీలో ఎరువులు అమ్మకాలు చేపట్టి వచ్చిన డబ్బులను మార్క్‌ఫెడ్‌కు జమచేయలేదు. కనీసం డబ్బులు కూడా రైతులకు ఎక్కువ శాతం రుణాలు ఇవ్వాల్సి ఉన్నా వారికి ఇవ్వలేదు. వేరే మార్గాలకు మళ్లించారు.

ఆడిట్‌తో వెలుగులోకి..

సొసైటీల్లో జరిగిన ఆడిటింగ్‌లో కీలకమైన విషయాలు బయటపడ్డాయి. దీంతో అధికారులు చర్యల కు ఉపక్రమిస్తున్నారు. జిల్లాలో 23 సొసైటీలో నిధులు పక్కదారి పట్టినట్లు గుర్తించారు. వాటిని రికవరీ చేసేందుకు ప్రయత్నాలను చేస్తున్నారు. కొన్ని సొసైటీలో ఎక్కువ మొత్తంలో నిధులు పక్కదారి పట్టించడం రైతులకు సంబంధించిన డిపాజిట్‌లను కూడా నిర్మాణాత్మక పనుల పేరుమీద వినియోగించడం గడువు ముగిసిన రైతులకు డిపాజిట్‌లను వాపసు ఇవ్వకపోవడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. వీటిలో కొన్ని సొసైటీలకు ఇప్పటికే అధికారులు నోటీసులను జారీచేశారు.

నిధుల రికవరీపై అధికారుల దృష్టి

నిధుల రికవరీపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిపెట్టారు. మరికొన్ని సొసైటీలకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అధికారులు చర్యలకు ఉపక్రమిస్తుండగా స్థానిక ప్రజాప్రతినిధుల నుంచిఒత్తిళ్లు పెరుగుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి, రాష్ట్ర సహకారశాఖ ఉన్నతాధికారుల నుంచి ఒత్తిళ్లు పెరగడంతో అధికారులు కూడా రికవరీపై దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. జిల్లాలోని సొసైటీల పదవీకాలం మరో 7నెలల వరకు ఉంది. ఈలో పే పనులు పూర్తిచేసుకునే విధంగా కొన్నిసొసైటీల చైర్మన్లు పనిచేస్తున్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి న కమీషన్ రాగా జీతాల చెల్లింపుతోపాటు ఇతర పనుల కోసం మళ్లిస్తున్నారు. కొన్నిసొసైటీలకు 10లక్షల లోపుకమీషన్ రాగా, మరికొన్ని సొసైటీలకు రూ.కోటి వరకు కమీషన్ వచ్చింది. కొత్తగా వచ్చిన ఈ కమీషన్ డబ్బుల ను ఇతర పనులకు వినియోగించుకునేందుకు సొసైటీ చైర్మన్లు సిద్ధమవుతున్నారు. గోదాంల నిర్మాణం, భవనాల నిర్మాణం కోసం అనుమతులు ఇవ్వాలని సహకారశాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పూర్తిస్థాయిలో పనులు చేసేందు కు సిద్ధమవుతున్నారు. పాలకవర్గం గడువు ముగిసేలోపే రికవరీ చేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు.

నిధుల గోల్‌మాల్ వాస్తవమే..

- జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్‌రావు

కొన్నిసొసైటీల్లో గోల్‌మాల్ జరిగింది వాస్తవమే. వాటిపై చర్యలకు ఉపక్రమించాం. కొన్ని సొసైటీల నుంచి నిధుల రికవరీ కోసం నోటీసులు ఇచ్చాం. నిబంధనల మేరకే నిధులు ఖర్చు చేసేలా చూస్తున్నాం.

నీట్ పేపర్ లీకేజీపై 19న స్టూడెంట్ మార్చ్

- నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి: విద్యార్థి సంఘాలు

నిజామాబాద్ అర్బన్, జూన్ 17: నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏపీఎస్‌యూల ఆధ్వర్యంలో ఈనెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న స్టూడెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్‌లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో చదివేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలన్నారు. దేశవ్యాప్తంగా 24లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాసారని ఫలితాలలో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని, సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. 19న నిర్వహించే స్టూడెంట్ మార్చ్‌ను విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి గణేష్, ఏపీఎస్‌యు జిల్లా కార్యదర్శి అనిల్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా సురేష్‌రెడ్డి

నిజామాబాద్, జూన్17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా, రాజ్య సభలో ఫ్లోర్ లీడర్‌గా జిల్లాకు చెందిన కేఆర్ సురేష్ రెడ్డిని పార్టీ అధినేత కేసీఆర్ నియమించారు. గతంలో ఉన్న కె.కేశవరావు స్థానంలో సురేష్‌రెడ్డికి అవకాశం ఇచ్చినట్లు రాజ్యసభ, లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమవారం విడివిడిగా లేఖలు రాశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోగానే ఎంపీ కేశవరావు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కాగా.. సురేశ్‌రెడ్డి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా, రాజ్య సభలో పక్ష నేతగా నియామకం కావడం పట్ల జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.







భక్తిశ్రద్ధలతో బక్రీద్

- జిల్లావ్యాప్తంగా ఈద్గాల వద్ద ముస్లిముల ప్రత్యేక ప్రార్థనలు
- మజీద్‌ల వద్ద దానధర్మాలు
- పోలీసుల భారీ బందోబస్తు

ముస్లింలు పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ సోమవారం జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నగరంలోని ఖిల్లా ఈద్గా, ఇచ్చియా మజీద్, తదితర ప్రాంతాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనా మందిరాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బక్రీద్ సందర్భంగా ధానధర్మాలు చేయడం ద్వారా మంచి జరుగుతుందనే ఉద్దేశ్యంతో మజీద్‌ల వద్ద ధానధర్మాలు చేశారు. జిల్లాలో ఎక్కడా అవాంచనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

- నిజామాబాద్ అర్బన్





ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ..





నగరంలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు

పల్లెపోరుపై కాంగ్రెస్ నజర్!



- గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జడ్పీ సీట్ల కోసం ప్రయత్నాలు
- గ్రామాల్లోని బీఆర్ఎస్‌లోని బలమైన నేతలను చేర్చుకునేందుకు ప్రయత్నాలు
- మెజార్టీ సీట్లు సాధించేందుకు ఇప్పటినుంచే కసరత్తు
- బీఆర్ఎస్ నేతల పట్టింపు లేదని పార్టీ మారేందుకు సిద్ధమవుతున్న ప్రజాప్రతినిధులు

నిజామాబాద్, జూన్17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ నేతలు దృష్టి సారిస్తున్నారు. జిల్లాలో మెజార్టీ సీట్లను సాధించేందుకు ప్రయత్నాలను చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం వలసలను ప్రోత్సహించేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంతనాలు జరుపుతున్న నేతలు జిల్లాస్థాయిలో బలమైన నేతలను గుర్తించి పార్టీలో చేర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. వచ్చేస్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీ నుంచి మండల పరిషత్, జిల్లా ప రిషత్ వరకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులే ఎక్కువగా ఎన్నికయ్యేలా పావులు కదుపుతున్నారు. గత కొన్నేళ్లగా స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్‌దే పైచేయిగా కొనసాగుతూ వచ్చింది. రాష్ట్రంలో అధికారం కోల్పోవడం, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలే గెలవడం, పార్లమెంట్ ఎన్నికల్లో అతి తక్కువగా ఓట్లు రావడంతో ఎన్నికలపై దృష్టి పెట్టిన కిందిస్థాయి నేతలు కూడా కాంగ్రెస్, బీజేపీల వైపు చూసున్నారు. పార్టీ రాష్ట్ర నేతల ఆదేశాల మేరకు ఎలాగైనా అన్ని నియోజకవర్గాల పరిధిలో బడా నేతలను చేర్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు సన్నద్ధమవుతున్నారు. ఎమ్మెల్యేలతోపాటు సీనియర్ నేతలు మాట్లాడుతూ చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా జరుగనున్నాయి. గ్రామ పంచాయతీల్లో సర్పంచులు పదవీకాలం ఫిబ్రవరిలోనే పూర్తయ్యింది. అప్పటినుంచి ప్రత్యేకఅధికారుల పాలన కొనసాగుతోంది. కేంద్రప్రభుత్వ పంచాయతీరాజ్‌చట్టం ప్రకారం ఆరు నెలల్లోపు గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలి. కేంద్రం పూర్తి పాలకవర్గం పంచాయతీల్లో ఉంటేనే నిధులను విడుదల చేస్తుంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల పదవీ కాలం జూలై 3తో పూర్తి కానుంది. ఈ మూడంచెల స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే పరిస్థితి ప్రభుత్వానికి ఏర్పడుతుంది. మరో 15రోజుల్లో జెడ్పీ, మండల పరిషత్ పదవులు ఖాళీ అవతుండటంతో ప్రభుత్వం కూడా పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మూడునాలుగు నెలల్లో ఈ మూడంచెల వ్యవస్థకు సంబంధించిన ఎన్నికలను నిర్వహించనుంది. గ్రామ పంచాయతీల ఎన్నికలు పార్టీరహితంగా జరుగనుండగా, మండల పరిషత్, జెడ్పీ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరుగనున్నాయి.

అధికార పార్టీకి కీలకంగా ..

ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కీలకం కానున్నాయి. రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గత గ్రామ, పంచాయతీలు, మండల, జెడ్పీ స్థాయిలో ఆ పార్టీ నేతలు ప్రజాప్రతినిధులుగా నామమాత్రంగానే ఎన్నికయ్యారు. జెడ్పీచైర్మన్‌గా, మండల పరిషత్ అధ్యక్షుడిగా తక్కువమందే ఉన్నారు. జిల్లాస్థాయిలో సర్పంచులు కూడా కొన్నిగ్రామాల పరిధిలోనే పనిచేశారు. పదేళ్లకు మించి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే మెజార్టీ ప్రజాప్రతినిధులుగా ఉన్నారు. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చింది. అప్పటి నుంచి గ్రామపంచాయతీలు, మండలపరిషత్, జిల్లా పరిషత్‌లపైన దృష్టిపెట్టింది. పార్లమెంట్ ఎన్నికల వరకే జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లను చేర్చుకున్నారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం మరో 7నెలలు ఉన్న కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, చైర్మన్లను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. వచ్చే ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలు దృష్టిపెట్టారు. సీఎం నుంచి మంత్రుల వరకు పార్టీక్యాడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. జీపీ నుంచి జెడ్పీల వరకు అన్నివారే కైవసం చేసుకునేలా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఈఎన్నికలు మరికొంతకాలంలో నిర్వహించే అవకాశం ఉండటంతో ముందస్తుగానే ఎక్కువ మందిని చేర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీలో కీలకంగా ఉన్న బీఆర్ఎస్ బలమైన నేతలతోపాటు మండల, జెడ్పీ స్థాయిలో ఉన్ననేతలను చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలనిర్వహణకు ముందే బీఆర్ఎస్‌లో ఉన్న నేతలను కాంగ్రెస్‌లోకి చేర్చుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. గ్రామ, మండల స్థాయిలో ఓట్లు తీసుకువచ్చే నేతలను గుర్తించివారితో మంతనాలు జరుపుతున్నారు. పార్టీలో చేరితే సరైనన్యాయం చేయడంతోపాటు స్థానిక సంస్థల్లో పోటీచేసేందుకు అవకాశం ఇస్తామని హామీలు ఇస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కొంత మందిని చేర్చుకున్న ఈఎన్నికలు వచ్చేలోపు మిగతావారిని ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నేతల ద్వారా చేర్చుకునేందుకు ఈ ప్రయత్నాలను చేస్తున్నారు. కాంగ్రెస్ ముందస్తుగా బీఆర్ఎస్ నేతలవైపు దృష్టిసారించడంతో బీజేపీ నేతలు కూడా ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. కీలకమైన సీట్లను సాధించడంతోపాటు జెడ్పీలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులే జెండా ఎగరవేసేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. ఈ ఎన్నికల్లోపు ఎక్కువ మంది బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌తోపాటు బీజేపీలో చేరే పరిస్థితి కన్పిస్తోంది. ఎమ్మెల్యేలతోపాటు నేతలు ప్రయత్నాలు చేస్తే కొంతమేర ఆగే అవకాశం ఉంది.

అందని బిల్లులు.. అవస్థలో పాడి రైతులు


నడ్కుడలోని విజయ డెయిరీ సెంటర్‌లో పాలు పోస్తున్న మహిళా రైతు

డొంకేశ్వర్, జూన్17: ప్రభుత్వ డైరీలో పాలు పోసి పాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 15రోజులకు ఒక్కసారి బిల్లులు ఇస్తున్నారు. గత ఆరు నెలల క్రితం వరకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేశారు. మే నెల నుంచి జూన్ 15వ తేదీ వరకు బిల్లులు రావాల్సి ఉంది. పాడి రైతులకు రావల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించక పోవడంతో జిల్లాలోని పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. డొంకేశ్వర్ మండలం నడ్కుడ గ్రామంలోని విజయ డెయిరీ సెంటర్ 2లో 40మంది పాడి రైతులు ప్రతీరోజు ఉదయం సాయంత్రం వేళల్లో 120లీటర్ల పాటను విజయ డెయిరీకి పోస్తారు. పాలు పోసి రైతులకు మూడు విడుదల పాల బిల్లులు ఇంకా ఇవ్వలేదు. దీంతో సెంటర్ నిర్వహించే ఇన్‌చార్జీలకు రైతులు బిల్లులు ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. బిల్లులు రాకపోతే గేదేలకు దాన గడ్డి ఏలా తీసుకురావాలని గేదేలు కొన్నప్పుడు తీసుకున్న బాకీలు వాటికి కిస్తీలు ఎలా చెల్లించాలంటూ సెంటర్ నిర్వాహకులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల పట్ల విజయ డెయిరీ అధికారులు కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడుతున్నారు. ప్రధానంగా పాలు పోసి రైతులు వ్యవసాయం పాడిపశువులపై ఆధారపడి జీవిస్తారు. గత మూడు బిల్లుల డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ కాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీంతో సంఘంతో పాటు చిట్టీల డబ్బులు రోజువారీ ఖర్చులు చెల్లించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రైవేటు డెయిరీలకు పాలు పోస్తే సకాలంలో డబ్బులు చెల్లించకుండా మోసం చేస్తారని రైతులు పాలు పోయక అందుకే తక్కువ ధర అయినప్పటికీ ప్రభుత్వ రంగ సంస్థలైన విజయ డెయిరీకి పాలు పోస్తున్నామన్నారు. ప్రభుత్వం కూడా రైతులకు పాల బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాల బిల్లులు తొందరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని పాడి రైతులు కోరుతున్నారు.

పాల బిల్లు తొందరగా చెల్లించాలి

పాల బిల్లులు చెల్లించడంలో ఆలస్యం చేస్తున్నారు. దీంతో మాకు ఇబ్బంది ఏర్పడుతుంది. కుటుంబ అవసరాలతో పాటే గేదేల దాణా తేవడానికి డబ్బులు ఉండడం లేదు. గతంలో విజయ డెయిరీ ద్వారా పశువులకు దాణా సబ్సిడీపై ఇచ్చేవారు. ఇప్పుడు దాణా ఎక్కువ రేటు ఉంది. ఇకనైనా ప్రభుత్వం సబ్సిడీపై దాణా అందించాలి.

\- మాడబోయి లక్ష్మీ (పాడి రైతు, నడ్కుడ)

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

డిచ్‌పల్లి, జూన్17: మండలంలోని ధర్మారం(బీ) గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజలింగంను విధుల నుంచి సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రాజలింగం కామారెడ్డి జిల్లా గాంధారి మండలం బూర్గుల్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో చెక్కులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావడంపై విచారణ చేసిన అధికారులు అవకతవకలు నిజమని తేల్చడంతో కార్యదర్శి రాజలింగంను కలెక్టర్ సస్పెన్షన్ చేశారు. ధర్మారం(బీ) పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్‌తో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు భయందోళన మొదలైంది.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే


కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ధన్‌పాల్

పెద్దబజార్, జూన్ 17: న్యూఢిల్లీలో శాస్త్రిభవన్‌లో బొగ్గు గనుల శాఖ కార్యాలయంలో తెలంగాణ నుంచి నూతనంగా బొగ్గుగనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గంగపురం కిషన్‌రెడ్డిని సోమవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. నిబద్ధతతో పాటు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తే పార్టీ గుర్తిస్తుందనడానికి కిషన్‌రెడ్డి నిదర్శనమని అన్నారు. గతంలో కేంద్ర హోం సహాయ మంత్రిగా, పర్యాటక శాఖ మంత్రిగా, రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని మోదీ 3.0లో తెలంగాణ నుంచి ఇద్దరికి అవకాశం కల్పించినందుకు పెద్దలకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

నిబంధనలు పాటించాలి : సీపీ

ఖిల్లా, జూన్ 17: నగరంతో పాటు జిల్లాలో కొన్ని కార్యక్రమాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు ఇళ్లు కిరాయికి ఇచ్చే ముందు వారికి సంబంధించిన వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలిపి ఇళ్లు కిరాయికి ఇవ్వాలని కోరారు. గతంలో కొన్ని కేసులు నమోదైనందున ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అనుమతులు లేకుండా నగరంతో పాటు జిల్లాలో డ్రోన్‌ల వాడకం చేయవద్దని కోరారు. విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించి అనుమతులు తీసుకోవాలన్నారు. డీజే హైవాల్యూమ్, లౌడ్ స్పీకర్‌లను వినియోగిస్తే పోలీసుల అనుమతులు తీసుకోవాలని ఆయన కోరారు. మాల్స్, సినిమా హాల్స్‌లో, హోటళ్లలో ప్రజల కోసం సెక్యూరిటీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. సినిమా థియేటర్స్‌లో ఏ-సర్టిఫికెట్ సినిమాలకు మైనర్లను అనుమతించకూడదని ఆయన కోరారు.

పేరుకుపోతున్న చెత్త.. పట్టించుకోని అధికారులు

● పాముల భయంతో బిక్కుబిక్కుమంటున్న బస్తీవాసులు


రోడ్డుపక్కన పెరిగిన పిచ్చి మొక్కలు

మోస్రా,జూన్17: మండల కేంద్రంలోని బస్తీల్లో పిచ్చి మొక్కలు, గడ్డితో నిండిపోయింది. బస్తీలు కొన్ని ఏరియాల్లో డ్రైనేజీ కూడా లేవు. శుభ్రత లేక ఎక్కడికి అక్కడే మురికి నిలువ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. రానున్న వర్షాకాలం సందర్భంగా రోగాలు ప్రబలే అవకాశం ఉన్నది. అదేవిధంగా పిచ్చి మొక్కలు పెరిగి చెత్త పేరుకుపోయింది. పాముల భయంతో బతుకుతున్నామని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఇప్పటికి స్పందించలేదని ఆరోపిస్తున్నారు. కనీసం పరిశుభ్రం చేయించలేదని, నీటి కొరత ఏర్పడిన విషయం సదరు పంచాయతీ కార్యదర్శికి మొరపెట్టినా పట్టించుకోవట్లేదని స్థానికులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాక ఎన్నో రోజులుగా భయం గుప్పిట్లో బతుకు కొనసాగిస్తున్నామన్నారు. కావున సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కారం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.


మొక్కలతో నిండిన మురుగుకాలువ

సిద్దేశ్వరుడికి అభిషేకం


డొంకేశ్వర్ పాత ఊరిలోని శివలింగానికి జలాభిషేకం చేస్తున్న గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు

పెర్కిట్, జూన్17: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శివాలయంలో భక్తులు సిద్దేశ్వరునికి అభిషే కాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించారు. చుట్టుపక్కల నాలుగు జిల్లాల నుంచి అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి సిద్దేశ్వరుడిని దర్శించుకున్నారు. నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో పల్లకిసేవలో ఆర్మూర్ భజన మండలి సేవలో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. సిద్దులగుట్టపై విచ్చేసిన భక్తులకు సల్లగరిగే నడ్పి నర్సయ్య రుక్మబాయి కుటుంబసభ్యులు, పైపుల రాజారెడ్డి, అమ్రాద్ గ్రామవాసి దన్‌కాంత్ కుటుంబసభ్యులు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, ఎస్సై అశోక్, పీసీ.గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, హజారీ సతీష్, బోండ్ల ఆనంద్, ప్రశాంత్‌గౌడ్, సిద్దులగుట్ట సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

సిద్దులగుట్టను దర్శించుకున్న సివిల్ జడ్జి


సిద్దులగుట్టపై దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి

ఆర్మూర్‌రూరల్, జూన్17: ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్దులగుట్టను సోమవారం నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి పి.పద్మావతి కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. గుట్టపై ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించారు. నవనథ సిద్దులగుట్టపై వెలిసి స్వయంభు శివలింగానికి పంచామృతలతో అభిషేకాలు చేశారు. సిద్దులగుట్టపై నెలకొన్న స్వయంభు శివలింగం ప్రాముఖ్యత, సిద్దులగుట్ట చరిత్ర, నవనాథ సిద్దుల తపస్సు తదితర విషయాలను పురోహితుడు కుమారశర్మను సీనియర్ సివిల్‌జడ్జి పద్మావతి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీని యర్ సివిల్‌జడ్జి పద్మావతి మాట్లాడుతూ సిద్దులగుట్ట అద్భుతంగా ఉందని, పవిత్ర సిద్దులగుట్ట మహాత్యం చాలా గొప్పదని తెలిసి కుటుంబసభ్యులతో కలిసి వచ్చామన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్‌జడ్జి పద్మావతిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలకు భూములు సిద్ధం చేసుకుంటున్న రైతులు


భూమిని చదును చేస్తున్న రైతు


టిప్పర్ ద్వారా చెరువు మట్టిని తరలిస్తున్న రైతు

మోర్తాడ్, జూన్17: రైతులు వర్షాకాలం పంటలు వేయడానికి తమ భూములను సిద్ధం చేసుకుంటున్నారు. తమ భూముల్లో భూసారాన్ని పెంచడానికి చెరువుల నుంచి పూడికమట్టిని తరలిస్తున్నారు. మండలంలోని రైతులు రబీ సీజన్ ముగిసి పంటలు చేతికందడంతో ఖాళీ అయిన భూముల్లో పంటలు వేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లోని చెరువు మట్టిని టిప్పర్‌ల ద్వారా తమ భూముల్లోకి తరలిస్తున్నారు. ఒక్కో టిప్పర్ మట్టికి సుమారు రూ.6వేలు ఖర్చుచేస్తున్నారు. ఖరీఫ్‌లో సాగుచేసే పసుపు, మొక్కజొన్న పంటలు అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు నల్ల మట్టిని వాడుతున్నారు. అంతేగాక ఇతర ప్రాంతాల నుంచి పెండలారీలను, గొర్ల ఎరువును తెప్పిస్తున్నారు. ఒక పెండ లారికి సుమారు రూ.20వేల ధర పలుకుతుంది. గొర్ల ఎరు వు ఖరీదైన గాని రైతులు వెనుకడుగు వేయకుండా అధిక దిగుబడి కోసం పంటలకు వాడుతున్నారు. రైతులు తమ భూములకు భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాల ప్రకారం వ్యవసాయఅధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే అధికంగా పంటలు దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు ఖరీఫ్‌పంటలపై గ్రామాల్లో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. రైతులు వ్యవ సాయాధికా రుల సూచనలు పాటిస్తే మరింత దిగుబడి సాధించే అవ కాశం ఉంది. తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు.

గ్రామ పంచాయతీ భవనం మంజూరు ఎప్పుడో!



బంజారా సంఘంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ

● అద్దెభవనంలో కొనసాగుతున్న చేనంబర్ తండా పంచాయతీ కార్యాలయం

మోస్రా,జూన్17: తండాల అభివృద్ధిలో భాగంగా గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగానే మోస్రా మండలంలో చే నెంబర్ తండా(దుబ్బ)ను బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. ఈ చే నెంబర్ తండా గ్రామ పంచాయతీ ఏర్పాటు 2019 ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. మా తండాలో గ్రామ పంచాయతీ భవనం లేక గ్రామపం చాయతీని బంజారా సంఘంలో కొనసాగిస్తున్నామని గ్రామ పంచాయతీ నిర్మాణం చేయాలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి గ్రామస్థులు, గ్రామ నాయకులు తీసుకెళ్లారు. మండల అధికారుల ఆధ్వర్యంలో పంచాయతీ భవనం నిర్మాణం కోసం 2023 సంవత్సరం జూన్ నెలలో స్థలాన్ని పరిశీలించగా, స్థల వివాదం కారణం వాళ్లు ఏం చేయలేక ఊరుకున్నారని స్థానికుల సమాచారం.

పంచాయతీ భవనం నిర్మాణం కొరకు మండల అధికారుల, మండల నాయకుల, గ్రామ నాయకుల సమక్షంలో స్థలాన్ని పరిశీలించినప్పటికీ శంకుస్థాపన చేయలేదు. అదేవిధంగా ఈ గ్రామ పంచాయతీలో కేవలం ఒక కార్యదర్శి, వాటర్ మెన్ ఇద్దరు మాత్రమే పని చేస్తూ ఉన్నారు. ఇక్కడ సిబ్బంది కొరత ఉన్నది. సిబ్బందిని ఏర్పాటు చేస్తే కొద్ది రోజులు మాత్రమే పని చేసి మానేశా

బంజారా సంఘంలో కార్యాలయం కొనసాగుతోంది.


● గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి

గ్రామ పంచాయతీ ఏర్పడిన నుండి గ్రామ బంజారా సంఘంలోనే కొనసాగుతా వస్తుంది. సొంత భవనం ఏర్పడితే పలు సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రజలకు మరింతసేవ చేయవచ్చు.

‘చంద్రబాబు ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తాం’

బోధన్‌రూరల్,జూన్17: తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇస్తే తెలంగాణలో వచ్చే స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తామని జిల్లా పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యాదగౌడ్ అన్నారు. సోమవారం బోధన్‌కు వచ్చిన ఆయనను మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొడాలి రవికుమార్, రామ్మూర్తి నాయుడు తదితరులున్నారు.

వర్షాలు కురియాలని పూజలు

బోధన్‌రూరల్,జూన్17: బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తండా గ్రామంలో ఎకాలంలో వర్షాలు కురియాలని గ్రామస్థులు సోమవారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సంప్రదాయ ప్రకారం స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రైతులు వర్షాల కొరకు నిరీక్షణ పడకుండా సకాలంలో వర్షాలు కురియాలని, పంటలు సమృద్ధిగా పండేలా చూడాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శివలింగానికి జలాభిషేకం

డొంకేశ్వర్, జూన్17: మండల కేంద్రంలోని పాత ఊర్లో ఉన్న గంగానది ఒడ్డున ఉన్న శివలింగానికి సోమవారం డొంకేశ్వర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వర్షాలు కురువాలని ప్రత్యేక పూజలు చేశారు. పక్కనే ఉన్న గంగానది నుంచి గంగాజలాలు తీసుకువచ్చి శివలింగానికి జలాభిషేకం, పాలాభిషేకం చేశారు. భజన కీర్తనలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతీ సంవత్సరం సిరి నైవేద్యాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటారు. గ్రామంల పాడి పంటలు సల్లంగా ఉండాలని వేడుకున్నారు.

హరితహారం చెట్ల నరికివేత


సాహెబ్‌పేట్ వద్ద రహదారికి ఇరువైపుల నరికివేసిన హరితహారం చెట్లు

వేల్పూర్, జూన్17: ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించేందుకు రహదారులకు ఇరువైపుల హరితహారం మొక్కలు నాటారు. అవి ప్రస్తుతం చెట్లుగా ఎదిగాయి. అయితే చెట్లు ఏపుగా పెరగడం వల్ల నీడతో తమ భూమిలో పంటలు సరిగ్గా పడడం లేదంటు ఒక వైపు రైతులు, మరోవైపు విద్యుత్ సరఫరా అటంకం కలుగుతున్నాయి. దీంతో కరెంటు వైర్లకు తాకుతు ఉన్న హరితహారం మొక్కలను సిబ్బంది వాటిని నరికి వేస్తున్నారు. ముందు చూపు లేకుండా ఉపాధిహామీ పథకం సిబ్బంది విద్యుత్ లైన్‌లను గమనించకుండా, అలాగే రైతుల భూముల్లో నాటుతూ తమ లక్ష్యాన్ని పూర్తిచేయడంతో ఈ దుస్థితి నెలకొంది. మండలంలోని ప్రధానరహదారుల పెరిగిన హరితహారం చెట్లు ఈ రకంగా నరికి వేతకు గురవుతుండడం, మరో వైపు అగ్నికి కాలిపోవడం వల్ల లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు మెంట్రాజ్‌పల్లి రైతువేదికలో వరిసాగుపై సదస్సు

డిచ్‌పల్లి,జూన్ 17: మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 11గంటలకు రైతులకు వానాకాలంలో వరిసాగు అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నారు. హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వార అవగహన కల్పిస్తారని మండల వ్యవసాయాధికారి రాంబాబు తెలిపారు.

విగ్రహాలకు తొలగని ముసుగు

డొంకేశ్వర్, జూన్ 17: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లోకి వచ్చిందంటే హడావిడి చేసి సంబంధిత అధికారులు ఎన్ని కలు పూర్తయిన తర్వాత ఇంత హడావిడి కనిపించలేదు. గ్రామాల్లో ఉన్న బ్యానర్లు, పార్టీల జెండాలు, గోడలపై ఉన్న రాతలు తొలగిం చడంతో విగ్రహాలకు ముసుగులు వేయడంతో బిజీబిజీ అవుతారు. ఎన్నికల కోడ్ ముగిసి 15 రోజులు అవుతున్న డొంకేశ్వర్ మండలం తొండకూర్ గ్రామంలోని ప్రధానకూడలి వద్ద ఒక్కే వరుసలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ, నెహ్రూ విగ్రహాలు ఉన్నాయి. అదే వరుసలో ఉన్న గాంధీ విగ్రహానికి ముసుగు తొలగించి మాజీ ప్రధాన మంత్రులు నెహ్రూ, ఇందిరాగాంధీ విగ్రహాలకు ముసుగు అలాగే ఉంచారు. కోడ్ పూర్తయిన అధికా రులు ముసుగు తొలగించడంలేదు. ప్రతినిద్యం గ్రామపంచాయతీ కార్యా లయానికి ఆ విగ్రహం ముందు నుంచే అధికారులు వెళ్తారు. విగ్రహాలకు ముసుగు వేసిన అధికారులకు ఇవి కనిపించకపోవడం విశేషం.


తొండాకూర్‌లో విగ్రహాలకు తొలగించని ముసుగు

తాళం వేసిన ఇంట్లో చోరీ

సిరికొండ జూన్ 17 : తాళం వేసిన ఇంటిలో గుర్తు తెలియని దొంగలు చొరబడి పద్దెనిమిదిన్నర తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. సీఐ బిక్షపతి సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో గన్నారం రాంచందర్ ఇంటిలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు చొరబడి బంగారాన్ని అపహరించారు.రాంచందర్ బతుకు దెరువు కోసం దుబాయి వెళ్లగా ఆయన భార్య శ్యామల రావుట్లలో పెద్ద నాన్న చనిపోవడంతో అక్కడికి వెళ్లింది. రాంచందర్ కుమారులు రోహిత్, ప్రణీత్‌తో పాటు వారి స్నేహితుడు మారుతీ తో కలిసి రాత్రి కింది ఇంటికి తాళం వేసి పై పోర్షన్‌లో నిద్రించారు. రాత్రి రెండు గంటలకు శ్యామల పెద్ద కుమారుడు రోహిత్ టాయిలెట్ కోసం కిందికి వచ్చినప్పటికి గమనించలేదని చెప్పినట్లు సీఐ తెలిపారు. ఉదయం ఏడున్నర గంటలకు వచ్చి చూడగా డోరు తీసి ఉందని తెలిపారు. ఇంటిలోపలికి వెళ్లి చూడగా బీరువ తెరిచి ఉందని వస్తువులన్నీ చిందరవందరగా ఉన్నాయని రోహిత్ చెప్పారని సీఐ చెప్పారు. ఇంట్లో దొంగలు పడిన విషయం తెలియగానే ఇంటి యజమానురాలు శ్యామల న్యావనందికి చేరుకుని బీరువాలో చూడగా బొంగారం అపహరణకు గురయిందని బోరున విలపించారు. తొమ్మిది తులాల లాంగ్‌చైన్, నాలుగు తులాల నల్లపూసలు,మూడు తులాల బంగారు ఆభరణము, రెండు తులాల బ్రాస్‌లెట్, అర్ధ తులం ఉంగరం పోయినట్లు శ్యామల తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ భిక్షపతి వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు సీఐ తెలిపారు. సంఘన స్థలాన్ని సీసీఎస్ ఏసీపీ కిషన్ డాగ్ స్క్వాడ్‌తో వచ్చి పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించారు. సీఐ వెంట దర్పల్లి ఎస్సై విక్రమ్, సిరికొండ ఏ ఎస్సై బాల్‌సింగ్ ఉన్నారు.


వివరాలు సేకరిస్తున్న సీఐ

పేదలకు ఖుర్బానీ ఇవ్వడమే బక్రీద్ : జడ్పీ చైర్మన్



నందిపేటలో ఈద్గా వద్ద మాట్లాడుతున్న జడ్పీచైర్మన్

నందిపేట, జూన్17: పేద ప్రజలకు ఖుర్బానీ ఇవ్వడమే బక్రీద్ పండగ ముఖ్య ఉద్దేశమని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. సోమవారం నందిపేట మండలంలోని ఈద్గావద్ద ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండగ గురించి వివరించారు. మాంసాన్ని పేద లకు పంచిపెట్టారు.

సిరికొండ : మండలంలోని సిరికొండ, పెద్దవాల్గోట్, న్యావనంది, గడ్కోల్, కొండపూర్, చిన్నవాల్గోట్, హుస్సేన్‌నగర్,రామడుగు,రావుట్ల గ్రామాల్లో ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి ఈద్గాలకు చేరుకున్నా, గురువులు పండగా ప్రశాస్తన్ని వివరించారు.

వేల్పూర్: మండలంలోని వేల్పూర్, జాన్కంపేట్, పచ్చలనడ్కుడ, మోతె అంక్సాపూర్, పడిగెల, తదితర గ్రామాల్లో స్థానిక మసీదులలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మెండోర: మండలంలో మెండోర, పోచంపాడ్, వెల్కటూర్, దూదిగాం, చాకిర్యాల్, సోనపేట్ గ్రామాల్లో ముస్లీం సోదరులు బక్రీద్ పండగ పర్వదినాన్ని గ్రామాల్లో ఉన్న దర్గాల వద్ద ఉదయం ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పెర్కిట్ : పెర్కిట్, మామిడిపల్లి, ఆర్మూర్ శివారులో ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, శ్రీనివాస్, కౌన్సిలర్‌లు ముస్లీం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

రుద్రూరు : మండల వ్యాప్తంగా సోమవారం బక్రీద్ పండుగ సందర్బంగా గ్రామాలలోని ఈద్గాల వద్ద గ్రామాల ముస్లీం సోదరులు, యువకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రుద్రూరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

డిచ్‌పల్లి: మైనార్టీ సోదరులు సోమవారం బక్రీద్ పర్వదినం ఈద్గల వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలి యజేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. డిచ్‌పల్లి మైనార్టీ సంఘం ప్రతినిధి ఈద్గ వద్ద మౌళన మోసిన్ రజ బక్రీద్ పండ ప్రాముఖ్యత, కురుబాని విశిష్టత వివరించారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో మెదగాలని ఆయన సూచించారు. డిచ్‌పల్లి, ఖిల్లా డిచ్‌పల్లి, పోలీస్ బెటాలియన్, ఇస్లాంపూర, ఘన్‌పూర్, ధర్మారం(బి), బర్దిపూర్ లో ముస్లిం సోదరులు ఈద్గల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి, ఎంపీపీ చిన్నోళ్ల ముల్లంగి నర్సయ్య, మైనార్టీ సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



సిరికొండలో..



నవీపేట ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

నవీపేట : దర్యాపూర్ శివారులో ఉన్న ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు సైతం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ సందర్బంగా ఎస్‌ఐ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

కోటగిరి: ఉమ్మడి మండలంలో సోమవారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కోటగిరి, పొతంగల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లింసోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

ఇందల్వాయి : మండల కేంద్రం, సిర్నాపల్లి, నల్లవెల్లి, ఎల్లారెడ్డిపల్లి, ఇందల్వాయి గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు షేక్ హుస్సేన్, ముస్తాఫా, నయీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని కందకుర్తి, నీలా, సాటాపూర్, తాడ్‌బిలోలి, పేపర్‌మిల్, బోర్గాం, తాడ్‌బిలోలి, రెంజల్, వీరన్నగుట్ట గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.



కందకుర్తి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

బోధన్‌రూరల్:పట్టణంతో పాటు మండలం, సాలూరలో బక్రీద్ పండుగను మైనారిటీ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : గ్రామశివాలోని ఈద్గా వద్ద సాముహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చౌట్‌పల్లి ఈద్గాలో హసాకొత్తూర్, బషీరాబాద్, చౌట్‌పల్లి మస్లీంలు, కోనాసముందర్ అమీర్‌నగర్, ఉప్లూర్, కమ్మర్‌పల్లి గ్రామాల ఈద్గాలవద్ద అయ గ్రామాల ముస్లీంలు ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: అర్గుల్, బ్రహ్మణ్‌పల్లి, తొర్లికొండ, కొలిప్యాక్, కలిగోట్, చింతలూర్ పడకల్, కేశ్‌పల్లి, మునిపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలలో మైనారిటీ సోదరులు ఈద్గాల వద్దకు వెళ్ళి ప్రత్యేక నమాజ్ చేశారు. జక్రాన్‌పల్లిలో మండల కోఆప్షన్‌సభ్యుడు అక్బర్‌ఖాన్, మైనారిటీ సోదరులకు వివిధ పార్టీల నాయకులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న మోసిం రాజ

నిజాంసాగర్ కాలువలో మురుగు పూడికతీత

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన



నడ్కుడలో నిజాంసాగర్ కాలువలో పూడిక తీస్తున్న దృశ్యం

డొంకేశ్వర్, జూన్ 17: మండలంలోని నడ్కుడ గ్రామంలో ఉన్న నిజాంసాగర్ కెనాల్ మురుగుకాలువ పూడికతీత పనులకు అధికారులు సోమవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఉన్న మురికినీరంతా ఊరి మధ్యలో ఉన్న నిజాంసాగర్ కెనాల్‌లోకి చేరుతుంది. కొద్ది రోజులుగా కెనాల్ శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ గ్రామంలో ఉన్న 'పారిశుధ్యం అస్తవ్యస్తం' అన్న శీర్షికన ఇటీవల ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీంతో స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి ఉన్నతాధికారుల ఆదేశాలతో నిజాంసాగర్ కెనాల్ పూడికతీత జేసీబీతో పనులను చేపట్టారు. సుమారు కిలోమీటర్ వరకు కెనాల్ పూడిక తీయనున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



చిన్నారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

ఆర్మూర్‌రూరల్, జూన్17: ఆర్మూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల పాలెపు రాజు తండ్రి పాలెపు చిన్నారెడ్డి మృతి చెందడంతో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పెర్కిట్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. చిన్నారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకులు కంచెట్టి గంగాధర్, ద్యాగ ఉదయ్, భరత్, తదితరులు ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు : ఎస్‌ఐ

బోధన్‌రూరల్,జూన్17: అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని బోధన్ రూరల్ ఎస్‌ఐ నాగనాథ్ హెచ్చరించారు. ఇసుక నియంత్రణలో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోమవారం ఉదయం సాలూర మండలం మందర్నా మంజీర పరివాహక ప్రాంతం నుండి ఇలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే ట్రాలీలు, ట్రాక్టర్‌లు, టిప్పర్‌లు, లారీలు వేటిలోనైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. మంజీర పరివాహక ప్రాంతాల్లోని ప్రధాన కూడలిలలో పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందన్నారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఊపేక్షించేది లేదన్నారు.

డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని వినతి

ఆర్మూర్‌టౌన్, జూన్17: మున్సిపల్ పరిధిలోని 7వార్డు తిరుమల కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు. గత నెల 29వ తేదీన మున్సిపల్‌లో ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు నిర్మాణం చేపట్టలేదని, కచ్చడ్రైనేజీ వల్ల రాబోయే వర్షాకాలంలో డ్రైనేజీ నీరంత కాలనీలో, ఇళ్ళలో నిలిచిపోతుందని అన్నారు. డ్రైనేజీ నీటితో రోగాలబారిన పడే ప్రమాదం ఉందని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజావాణిలో వినతుల వెల్లువ



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు, రైతులు

మోపాల్, జూన్ 17: గ్రామాల్లో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఏఈ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని ఠాణాకుర్దు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు తమ లైన్‌మెన్‌ల ద్వారా సమస్య పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈదురుగాలులు వీచినప్పుడు ప్రజలు విద్యుత్ స్తంభాల వద్ద ఉండకూడదని కోరారు. ప్రతి సోమవారం ఠాణాకుర్దు సబ్‌స్టేషన్ వద్ద సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల రైతులు, ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి, జూన్ 17: విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రతి సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఈ ఉత్తమ్‌కుమార్ జాడే, ఏఈ సాయిలు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఉదయం సాయంత్రం సమయాల్లో జిల్లావ్యాప్తంగా సబ్‌డివిజన్, ఈఆర్వో, డివిజన్ కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులు ఏవైన సమస్యలు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని సాధ్యఆసాధ్యాలు పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

సుభాష్‌నగర్, జూన్ 17: విద్యుత్ ప్రజావాణికి మొదటి రోజు 21 దరఖాస్తులు వచ్చాయని ట్రాన్స్‌కో ఎస్‌ఈ రవీందర్ తెలిపారు. సోమవారం ఉదయం సెక్షన్ సబ్ డివిజన్ కార్యాలయాల్లో, సాయంత్రం జిల్లా ఎస్‌ఈ కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ డివిజన్‌లో 2, డిచ్‌పల్లిలో 5, ఆర్మూర్‌లో 5, బోధన్‌లో 9 వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు వచ్చినట్లు ఎస్‌ఈ రవీందర్ తెలిపారు. దరఖాస్తులన్నీ పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు వెంకటరమణ, రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి, విద్యుత్ వినియోగదారులు తదితరులు ఉన్నారు.

కార్మిక సంఘాల సమాఖ్య కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

బోధన్‌రూరల్,జూన్17: భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య అన్నారు. ఈ నెల 23న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో నిర్వహిస్తున్న రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 44కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ, టైల్స్, బీడీ, మోటార్, హమాలీ, భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వరంగ సంస్థ పరిశ్రమాలైన సింగరేణి, ఆర్టీసీ, జెన్‌కో, రైల్వే, విద్యుత్ శాఖ, బ్యాంకింగ్, విమానాయం, రక్షణవిభాగం, ఎల్‌ఐసీ వంటి తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా మోడీ ప్రభుత్వం అప్పజెప్పుతుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, బోధన్ నాయకులు సురేష్, గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పీ.గంగాధర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సాయాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో పోస్టర్ల ఆవిష్కరణలో నాయకులు

నీట్ పరీక్షలపై విచారణ జరిపి న్యాయం చేయాలి

పెద్దబజార్, జూన్ 17: నీట్ పరీక్షలపై విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. సోమవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ యూజీ పరీక్ష వ్యవహారంలో కేంద్రంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రంజిత్, రఘురాం, హన్మాండ్లు, అంజలి, రాధాకుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



పురస్కారం పొందిన విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, జూన్ 17: తెలంగాణ మున్నూరుకాపు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదోతరగతి, నీట్ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మున్నూరుకాపు విద్యార్థులకు సోమవారం బంగారుపతకాలతో పాటు ప్రశంసాపత్రాలతో సన్మానించారు. నగరంలోని శివాజీనగర్ మున్నూరుకాపు సంఘంలో నిర్వహించిన కార్యక్రమానికి నగర మేయర్ దండునీతూకిరణ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవిలావణ్య తదితరులు హాజరై విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, బంగారు పతకాలను అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తోటరాజశేఖర్, ప్రధాన కార్యదర్శి అబ్బాపూర్ రవి, ధర్మపురి సురేందర్, రాష్ట్ర అధ్యక్షుడు బాలాశ్రీనివాస్, వెంకటకిషన్, రమేష్, ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

బాడ్మింటన్ పోటీలో ప్రతిభచాటిన క్రీడాకారులు

మోపాల్, జూన్ 17: మండలంలోని ఫిట్‌నెస్ ఇండోర్ స్టేడియంలో సోమవారం బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-15,17,19 స్త్రీ, పురుషులు వివిధ విభాగాల్లో పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని సంఘం కార్యదర్శి కె.వి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి ఎం.సాయిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, జయప్రకాశ్, నరసింహా పాల్గొన్నారు.



గెలుపొందిన క్రీడాకారులు

జీజీహెచ్ ఆవరణలో వ్యక్తి మృతి

పెద్దబజార్, జూన్ 17: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో వ్యక్తి మృతిచెందారు. ఆసుపత్రి ఆవరణలోని ఓ షెడ్డు కింద బల్లపై సోమవారం ఉదయం అనుమానాస్పదంగా పడి ఉండటంతో పలువురు జీజీహెచ్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు పరిశీలించగా సదరు వ్యక్తి మృతిచెందినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని మార్చురికి తరలించారు. మృతుడు మాలపల్లికి చెందిన ఖాదర్‌గా గుర్తించారు. సదరు వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవీపేట,జూన్17: మండలంలోని అబ్బాపూర్(ఎం) శివారులోని అటవీ ప్రాంతంలో ఆకుల గంగారాం(60) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్‌ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. మృతుడు రెంజల్ మండలం దూపల్లికి చెందిన వాడని, గత నెల 26న అతడు అదృశ్యం అయ్యాడని ఎస్‌ఐ పేర్కొన్నారు. సోమవారం పశువుల కాపరులు మృతదేహన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారని అయన పేర్కొన్నారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిందని ఎస్‌ఐ పేర్కొన్నారు. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారని, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

మహిళ మెడలోంచి గొలుసు అపహరణ

డిచ్‌పల్లి,జూన్ 17: ప్రభుత్వ ముప్పై పడకల ఆస్పత్రి, డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ వెనుక భాగంలో ఘన్‌పూర్ వైపు నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి బైకుపై వచ్చిన ఇద్దరు దుండగులు మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు అపహరించి పరారయ్యాయరని ఘన్‌పూర్ గ్రామ యువకులు తెలిపారు. సమాచారం అందుకున్న గ్రామ యువకులు సీసీ పుటెజీని పరిశీలించగా కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగల ఆచూకీ లభించలేదు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవీపేట,జూన్17: మండలంలోని జన్నేపల్లి శివారులో ఆదివారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకోవడం జరిగిందని ఎస్‌ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. మండలంలోని నిజాంపూర్ నుంచి నవీపేట వైపు ఇసుక ట్రాక్టర్ వస్తుండగా జన్నేపల్లి వద్ద పట్టుకుని పోలీస్‌స్టేషన్ తరలించడం జరిగిందని ఎస్‌ఐ తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.150	రూ.280	రూ. 300
వెన్‌కాబ్(కిలో)	రూ.155	రూ.285	రూ. 305

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.72600	రూ.66,900	రూ.910

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : హరోం హర (10.45, 7.25, 10.40)
: ఇన్‌సైడ్ ఔట్-2 (ఇంగ్లీష్ 3డి) (2.00)
: మహారాజ (4.20)

స్క్రీన్-2 : ఇన్‌సాడ్ ఔట్-2 (ఇంగ్లీష్ 3డి) (11.25, 5.00)
: మనమే (1.45, 7.20, 10.35)

స్క్రీన్-3 : మహారాజ (10.45, 10.40)
: మ్యూజిక్ షాప్ మూర్తి (1.50)
: హరోం హర (4.40)
: నీదారే నీకథ (7.55)

స్క్రీన్-4 : చందు ఛాంపియన్ (హిందీ) (10.15, 1.25, 7.20, 10.30)
: ముంజియా (హిందీ) (4.35)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : మనమే (10.50, 1.45, 4.40, 7.35, 10.30)

స్క్రీన్-2 : మహారాజ (1.45, 4.45, 7.45)
: హరోం హర (10.30)

స్క్రీన్-3 : మహారాజ (10.40)
: హరోం హర (1.40, 7.35)
: నీదారే నీకథ (4.45)

దేవి : మహారాజ (11.15, 2.15, 6.15, 9.15)

నటరాజ్ : చందు చాంపియన్ (11.15, 2.15, 6.15, 9.15)

విజయ్ : హరోంహర (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్